కర్నూలు | నంద్యాల వార్త

26 అక్టోబరు, 2022 బుధవారం పేజీలు 4

శ్రీశైలం ఆలయద్వారాలు మూసివేత..!

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్ 25, ప్రభాతవార్త : శ్రీశైలం ఆలయం మంగళవారంనాడు సూర్యగ్రహణం కారణంగా ఉధయం 6.గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేయబడ్డాయి. ఆలయ ద్వారాలు మూసివేసే కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.లవన్న,సహాయ కార్యనిర్వహణాదికారి హరిదాసు, అర్చకస్వాములు పాల్గొన్నారు.ఉదయం వేకువజామున 3గంటలకు ఆలయద్వారాలు తెరచి మంగళ వాయిధ్యాలు,సుప్రభాతసేవ,శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉధయం 6.గంటలకు ఆలయద్వారాలను మూసివేయబడ్డాయి. కాగా సాయంకత్రం 6.30 గంటలకు ఆలయ ద్వారాలను శాస్త్రోక్తంగా తెరచిన తరువాత ఆలయశుద్ధి,సంప్రోక్షణ కార్యక్రమాలు జరిపించిన అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ప్రధోషకాలపూజలు జరిపించబడ్డాయి.రాత్రి 8 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది.అయితే భక్తులకు శ్రీస్వామివారి ఆలయంలో అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.అదే విధంగా ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయాలు మరియు సాక్షిగణపతి,హఠకేశ్వరం, పాలధార -పంచధార మరియు శిఖరేశ్వరం మొదలైన ఉపాలయ ద్వారాలను కూడా మూసివేయడం జరిగింది.ఈ సాయంకాలం 6.30 గంటలకు ఆలయద్వారాలు తెరచిన తరువాత ఆలయ శుద్ధి, సంప్రోక్షణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆయా ఆలయాలలో సాయంకాలపూజాదికాలను నిర్వహించబడ్డాయి. సూర్యగ్రహణం కారణంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా నిలుపుద చేయడం జరిగింది.అయితే రాత్రి 8గంటల నుంచి అల్పాహారం అందజేయం జరిగింది.

లైసెన్స్‌లు లేని ల్యాబ్‌లు.. స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం

- జిల్లాకు 3 పిహెచ్‌సిలు మంజూరు : డిఎం అండ్ హెచ్‌ఓ

నంద్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా నూతనంగా ఏర్పడింది. జిల్లాలో అక్రమంగా లైసెన్సులు లేకుండా ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు ఉన్న వాటిని వెంటనే మూసివేయాలని ఇప్పటికే కొన్ని సెంటర్లకు నోటీసులు జారీచేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటరమణ తెలిపారు. జిల్లాలోని 52 పిహెచ్‌సిలలో వైద్యుల, సిబ్బంది కొరత లేదన్నారు. పల్లెసీమల్లో ఫ్యామిలీ డాక్టరు పథకాన్ని పకడ్బందిగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో నాడు నేడు పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. జిల్లాకు పిహెచ్‌సిలు కొత్తగా మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలోని భూపనపాడు గ్రామంలోను, ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో, బనగానపల్లె నియోజక వర్గం, కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లెలో పిహెచ్‌సిలు మంజూరు అయ్యాయన్నారు. ఒక్కొక్క పిహెచ్‌సికి కోటి రూపాయల పైచిలుకుతో అన్ని రకాల వసతులతో భవనాలు నిర్మిస్తారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టరు పథకం జిల్లాలో పకడ్బందిగా అమలుచేస్తున్నామన్నారు. జిల్లాలోని లైసెన్సులు లేని అత్యధికంగా స్కానింగ్, ల్యాబ్‌లు పేద ప్రజల ప్రాణాలపై చెలగాటం అడితే సహించేది లేదని దాడులు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. డా.వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ కింద ఫ్యామిలీ డాక్టరు పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లు ఉండాలని ఉదయం పిహెచ్‌సిలో ఉండి మధ్యాహ్నం నుంచి పల్లెలో మంచంమీద వున్నవారి దగ్గరికి వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రతే్యక ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో ఉన్న 110 మంది వైదు్యలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పల్లె ప్రాంతాల్లో వైద్యసేవలు అందించేందుకు పిహెచ్‌సిలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది అ ప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లో.. ముమ్మర విద్యుత్ ఉత్పత్తి..!

9 గేట్లతో కొనసాగుతున్న నీటి విడుదల..

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్25, ప్రభాతవార్త : శ్రీశైలం కుడి,ఎడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో జేన్-కో అదికారులు ఉత్పత్తి ముమ్మరంగా కోనసాగిస్తున్నారు.ఈక్రమంలోనే కుడిగట్టు కేంద్రంలో 14.563 మిలియన్ యూనిట్లు, ఎడయగట్టు కేంద్రంలో 117.026 మిలియన్ యూనిట్లు మొత్తం 131.589 మిలియన్ యూనిట్ల విధ్యుత్ ఉత్పత్తిని గావించి జేన్ కో అదికారుల గ్రిడ్‌కు అనుసందానం చేసారు. ఎగువ పరివాహక ప్రాంతాలో బారి వర్షాలు కరుస్తున్న నేపథ్యంలో ఎడతేరపి కుండా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది.వచ్చిచేరుతున్న వరద నీటి శ్రీశైలం జలవనరులశాఖ అదికారులు ఎప్పటి కప్పుడు అంచన వేస్తు క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసే ప్రక్రియ కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లను మంగళవారం ఉదయం 6 గంటల సమయానికి 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి దిగువకు 2,79,370 క్యూసెక్యుల నీటిని విడుదల చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల సమయానికి ఒక్క గేటును మూసివేసి 9 గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుంది.వరద ప్రవాహ వేగంనుబట్టి గేట్ల సంఖ్యను పెంచడం,తగ్గించడం జరుగుతుంది.ప్రస్తుతంకు నీలం సాగర్ డ్యాం 9 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి దిగువ సాగర్‌కు ఒక్క స్పిల్‌వే గుండా మాత్రమే 2,51,433 క్యూసెక్యుల నీటిని దిగువకు సాగనంపుతున్నారు. కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 76,798 క్యూసెక్యులనీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 35,107 క్యూసెక్యుల నీరు, సుంకేసుల నుండి 21,725 క్యూసెక్యుల నీరు మొత్తం 1,33,630 క్యూసెక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు మంగళవారం సాయంత్రం 6 గంటల సమయా నికి నీటిమట్టం 884.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.8824టియంసిలుగా నమోదు అయింది.

ఆధ్యాత్మిక దీపోత్సవం .. కార్తీకం..



- కార్తీక దీపం..క్రాంతి స్వరూపం..
- ఈ నెలంతా పవిత్రమైనదే.. శివ, కేశవులకు ప్రీతిపాత్రం..
- శైవ, వైష్ణవ ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ..
- 30 రోజుల పాటు దీపారాధన..
- నేటి నుంచి కార్తీక మాసం...

2లో

"మహిమాన్వితమైన కార్తీక మాసం ఎంతో పవిత్రం.. శుభకరం.. ఈ కార్తీకమాసం చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసం. శరదృతువులలో రెండోవది.. పౌర్ణమి నాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి కార్తీకమనే పేరు వచ్చినట్లు పురోహితులు తెలుపుతున్నారు. హరిహరాదులకు ప్రీతికరమైన ఈ మాసంలో భక్తులంతా కఠిన నిష్టతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్థశి, ఏకాదశి, ద్వాదశి తిధులలో శివపార్వతుల అనుగ్రహం కోసం భక్తులు విశేష పూజలు చేస్తుంటారు"..

కోసిగి, ప్రభాతవార్త :

"శైవ సంప్రదాయాన్ని అనుసరించే వారెక్కువగా శివపూజలు నిర్వహిస్తారు. వైష్ణవ సంప్రదాయంలో నడుచుకునే వారు విష్ణు ప్రతిరూప ఆలయాల బాటపడుతారు..మరి శివ, కేశవులిద్దరు కలిసి పూజలందుకునే సందర్భం ఏదైనా ఉందా అంటే అదే కార్తీకమాసం. ఈ నెల 26వ తేది నుంచి 30 రోజుల పాటు శివుడికి, విష్ణువుకు నిష్టతో పూజలు చేస్తారు. అందుకే ఈ మాసంలో శైవ, వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి.. ఈ మాసంలో 30 రోజుల దీపారాధన ప్రత్యేకం. దీపారాధన చేయడం ద్వారా భక్తులు పుణ్యాన్ని ఆశిస్తారు. జిల్లాలోని ఆలయాలు దీపకాంతులతో శోభిల్లనున్నాయి..దైవ నామస్మరణలతో జిల్లా పులకరించనుంది..

శివ, కేశవులకు ప్రీతిపాత్రం:

ఆషాడమాసంలో యోగనిద్రలో పవళించిన శ్రీ మహావిష్ణువును ఈ కార్తీక మాసంలో తులసీదళాలతో పూజిస్తారు.. పరమ శివుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, బిల్వపత్రాలతో పూజలు నిర్వహిస్తారు. "ఓం నమో భగవతే రుద్రయా.. నమస్తే రుద్రయా..స్తవ ఉత్తోత ఇష్టేయే నమహా:" అంటూ లింగాకార భోళా శంకరుడికి అభిషేకాలు చేస్తారు.. ఇందులో పంచామృతాభిషేకం శ్రేష్టమైనది. కార్తీక పౌర్ణమినాడు కొందరు ప్రత్యేకంగా కేదరేశ్వర వ్రతం చేసారు. నదులు, చెరువుల్లో స్నానం ఆచరిస్తారు. ఉసిరిక పూజలు, వనభోజనాలు, ఉపవాసం చేయడం, యమధర్మరాజు ప్రీత్యార్థం కార్తీక దీపాలు వెలిగించడం ఈ మాసంలోనే సాగుతుంటాయి..ఈ మాసం ఉల్లాసానికి, ఉత్తేజానికి ప్రతీక..యోగానికి, ధ్యానానికి మహోత్తరమైన మాసం..

కార్తీక మాసం విశిష్టత:

హిందువులందరూ కార్తీక మాసాన్ని అత్యంత పవిత్రమైందిగా విశ్వసిస్తారు. ఈ నెలకున్న విశిష్టత దేనికీ లేదు. ఈ మాసంలో కార్తీక పౌర్ణమి ఎంతో ప్రాధాన్యం ఉన్న రోజు.. వైష్ణవ సంబంధ పండుగలు వైష్ణవ ఆలయాల్లో, శైవ సంబంధమైన ఉత్సవాలు శివాలయాల్లో ..

గొర్రెల మందపై.. చిరుత దాడి..!

- ఒక గొర్రె, మేక మృతి.. లబోదిబోమంటున్న రైతులు..

కోసిగి, అక్టోబరు 25, ప్రభాతవార్త : గత కొంత కాలంగా కోసిగి కొండల్లో చిరుతలు సంచారం చేస్తున్నాయి..కాగా సోమవారం రాత్రి కొండ సమీపంలోని గొర్రెల మందపై చిరుత దాడి చేసింది.. దీంతో ఒక మేక, గొర్రె మృతి చెందింది.. కోసిగి గ్రామంలోని బసవన్న కొండ, కోసిగిలోని తిమ్మప్ప కొండలలో గత మూడు నెలలుగా మూడు చిరుతలు సంచారం చేస్తున్నాయి.. వీటికి తోడు ఈ చిరుతలతో పాటు మరో మూడు పిల్ల చిరుతలు ఉండడంతో సమీప ప్రాంతంలోని రైతులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోని బసవన్న కొండ దగ్గర గొర్రెల మందను నిలుపకుని ఉన్న నరసప్ప మందపై చిరుత పంజా విసిరింది..అర్ధరాత్రి వేళలో చిరుత ఒక మేకను చంపి తింటున్న సమయంలో కుక్కలు మొరగడంతో నిద్ర లేచిన గొర్రెల కాపరి నరసప్ప వెంటనే గట్టిగా కేకలు వేయడంతో మేక కళేబరంను అక్కడే వదిలి పారిపోయినట్లు కాపరి తెలిపారు.. అలాగే తెల్లవారుజామున మరొకసారి చిరుత తన మందపై దాడి చేసి గొర్రెను చంపి తీసుకుని వెళ్తున్న సమయంలో తాను చూసి దానిని విడిపించుకున్నట్లు నరసప్ప తెలిపారు.. కాగా చిరుతల బారి నుండి తమను, తమ పశు సంపదను కాపాడాలని

పలుమార్లు అటవీశాఖ అధికారులకు తాను విన్నవించుకునప్పటికి అటవీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదని వాపోయాడు..

చిరుత దాడిలో మృతి చెందిన గొర్రెకు, మేకకు పోస్టుమార్టం:

చిరుత దాడిలో చనిపోయిన నరసప్పకు చెందిన గొర్రె, మేకకు మండళవారం పశువేద్యాధికారి పోస్టుమార్టం చేసారు.. అటవీశాఖ అధికారుల సూచన మేరకు గ్రామ సర్పంచ్ సమక్షంలో ఈ పోస్టుమార్టం నిర్వహించినట్లు, పోస్టుమార్టం నివేధికను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుకు న్యాయం చేస్తామని అటవీ శాఖాధికారులు తెలిపారు..

అధికారులపై..

కలెక్టరు ఆగ్రహం..!

: నాడునేడు పనులపై అసంతృప్తి
: జగనన్న గృహలనే వేగవంతం చేయాలి
: సెల్‌టార్చ్‌లో రికార్డుల పరిశీలన
: ప్యాపిలిలో కలెక్టరు ఆకస్మిక తనిఖీలు

ప్యాపిలి అక్టోబరు25(ప్రభాతవార్త): మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలో మంగళవారం కలెక్టరు మన్‌నజీర్‌సామూన్‌ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. అధికారులపై కలెక్టరు అగ్రహం వ్యక్తం చేశారు. తాహసిల్దార్ కార్యాలయానికి కలెక్టరు వచ్చిన సమయంలో కార్యాలయంలో కరెంటు లేకపోవడం వల్ల సెల్‌టార్చ్‌లో రికార్డులను పరిశీలించడం శోచనీయం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టరు మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్ లేకుండ పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ భూముల కబ్జాలపై దృష్టి సారించి కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని, ప్యాపిలి 62 సర్వే నెంబరు కబ్జాలు జరిగినట్లు వచ్చిన పిర్యాదులపై విచారించాలని తాహసిల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ఒకటి, నాలగవ సచివాలయాలను తనిఖీచేసి రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని, జగనన్న గృహలను వేగవంటం చేయాలని కోరారు. నాడు నేడు పనులు పూర్తి కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చశారు. బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి తనిఖీలు చేశారు. విద్యార్థినీలకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచిం చారు. కలెక్టరు ఉపాధ్యాయుని అవతారమెత్తి విద్యార్థినీలకు పాఠ్యాంశాలను బోధించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టరు వచ్చిన సమయంలో కరెంటు లేకపోవడం వల్ల తాహసిల్దార్ శివరాముడు సెల్‌లైట్‌తో రికార్డులు చూపించడం శోచనీయం. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, తాహసి ల్దార్ శివరాముడు, పిఆర్ ఏఈ ప్రభాకరరెడ్డి, ఎపివో వెంకటరమణ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాతృమరణాలను తగ్గించండి - కలెక్టర్

కర్నూలు, అక్టోబర్, 25, ప్రభాతవార్త : మాతృ మరణాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని సంబంధిత వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాల నివారణ తదితర అంశాలపై సంబంధిత వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఈ సంద్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చినపుడు వారితో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉంటే కనుక్కొవడం అంగన్వాడీ కార్యకర్తల బాధ్యత అని తెలిపారు. గర్భిణీ స్త్రీలుకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్స్ నిత్యం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎటువంటి హై రిస్క్ కేసులు ఉన్న వెంటనే ఆసుపత్రికి తరలించాలన్నారు. ప్రబుత్వం ప్రతి ఐదు వందల ఇళ్లకు ఒక సచివాలయాన్ని కేటాయించిందని, కావున ఆరోగ్య కార్యకర్తల ఎంతో జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలుకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్స్ ను పరిశీలించాలని డిఐఓను ఆదేశించారు. ప్రతి నిత్యం జిల్లా వారీగా గర్భిణీ స్త్రీల నివేదికలు తెప్పించుకొవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. అలాగే గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన చర్యలపై ఒక టెంప్లేట్ రూపొందించి వారి వివరాలు పూరించి వారిని సంరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏఎన్ఎం వారానికి రెండుసార్లు గర్భిణీ స్త్రీలును పరిశీలించి ఎటువంటి హై రిస్క్ ఉంటే వెంటనే వారిని సూపర్వైజర్ టాగ్ చేసి నిత్యం పరిశీలిస్తూ, ఏ సమస్య ఉన్న 108 తో మాట్లాడి అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి నెల క్యాలెండర్ ను రూపొందించి హై రిస్క్ కేసులను నివృత్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లైవ్ లిస్ట్ సంబంధిత అధికారులతో నిత్యం షేర్ చేసుకుంటూ చర్యలు చేపట్టాలన్నారు. మీకు అవసరం అనుకుంటే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వారి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ పిల్లలకు సరైన సమయంలో టీకాలు వేయించేలా అవగాహణ కల్పించాలన్నారు. అలా చేయడం వల్ల పిల్లలలో ఏ లోపాలు ఉన్న మనం గుర్తించి చర్యలు తీసుకువచ్చన్నారు. ఏఎన్ఎం లు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ కొత్తగా గర్భం దాల్చిన వారిని గుర్తించి వారికి సంబంధించిన యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ఏఎన్ఎంలకు ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశ డే భాగంగా వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లా మరియు డివిజన్ కార్యకర్తలతో మాట్లాడి వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, జి జి హెచ్ సూపరింటెండెంట్ నరేంద్రనాథ్ రెడ్డి, డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 23 ఫిర్యాదులు

నంద్యాల క్రైం, అక్టోబర్ 25, ప్రభాతవార్తః జిల్లా కే ంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన పోలీస్ స్పందనకు 23 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. ప్రతిసోమవారం ఎస్పీ కార్యాలయంలో పోలీస్ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి అనేకసమస్యలతో వచ్చిన ఫిర్యాదు దారులను వాటి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారు లకు ఆయన అదేశించారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సూచించారు. స్పందనకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను మళ్లి పునరావృతం కాకుండా చూడాలని అదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్కారం తక్షణమే చూడాలని అదేశించారు. ఎస్పీ కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్‌బిసిలో లోన్ ఉమాభారతీ తీసుకుందని సక్రమంగా కంతులు కట్టడం లేదు. జామీను పడిన శివ ఓబులేసు నోటీసులు వస్తున్నాయని అడిగినందుకు ఉమా భారతీ తనపై దిశ పోలీస్‌స్టేసన్‌లో కేసులు పెడుతానని బెదిరిస్తుందని శివ ఓబులేసు ఆమె ఫిర్యాదుచేశారు. ఇఓఆర్ మెడికో కన్సల్టేషన్ నడుపుతున్న డా.అపర్ణ చాగలమర్రి గ్రామానికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి తనకు కజకిస్తాన్‌లో మెడికల్ సీటు కావాలని రిజర్వుడు చేయమని చెప్పియున్నారు. కన్సల్టేన్సి వారు 100 డాలర్లతో సీటు రిజర్వేషన్ చేశారు. నాకు అక్కడి సీటు వద్దని కట్టిన డబ్బులను ఇవ్వాలని ఇవ్వకుండా మోసం డా.అపర్ణ మోసం చేశారు. బత్తలూరు గ్రామానికి చెందిన కె లక్ష్మీదేవి రూ.40 వేలు పొదుపు లోను తీసుకొని తన మామ అయిన రాజరావుకు ఇచ్చింది. డబ్బులు ఇవ్వమని రాజరావును అడిగితే ఇవ్వకుండా బుకాయిస్తు మోసం చేశారని లక్ష్మీదేవి ఫిర్యాదులో పేర్కొంది. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్యాక్షన్ గ్రామాలపై నిఘా పెంచాలి..

ప్యాపిలి అక్టోబరు25 ప్రభాతవార్త: ప్యాక్షన్ గ్రామాలలో నిఘా పెంచాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘవీరారెడ్డి కోరారు. మండల కేంద్రమైన జలదుర్గం, ప్యాపిలి పోలీసుస్టేషన్లలో మంగళవారం ఆయన ఆకస్మికంగా తనీఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో నాటుసారా విక్రయాలు, తయారీని పూర్తి స్థాయిలో నివారించాలని, నాటుసారా విక్రయదారులు, తయారుదారులపై కేసులను నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుస్టేషన్లకు వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దోంగతనాలను నివారించడానికి గస్తీని నిర్వహించి, అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని సేకరించి అసాంఘిక శక్తులను నివారించాలని, గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం పోలీసుస్టేషన్లలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ప్యాపిలి సిఐ శ్రీరాములు, ప్యాపిలి ఎస్సై రాకేష్, జలదుర్గం ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక దీపోత్సవం .. కార్తీకం..!

(మొదటి పేజీ తరువాయి)

జరగడం సర్వ సాధారణం. ఆ బేధాలు లేకుండా శివ, కేశవులను.. ఒకే రీతిన అర్పించడం కార్తీక పౌర్ణమి ప్రత్యేకత, పౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం ద్వారా దారిద్ర్యం తొలగిపోతుందని భక్తులు విశ్వసిస్తారు. పౌర్ణమి రోజున లింగాకార శివునికి అభిషేకం చేయడం వల్ల ఆయుస్సు పెరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు లలితాదేవిని సహస్ర నామాలతోపూజిస్తే సకల ఐశ్వర్యాలు లభిస్తాయి. కార్తీక పౌర్ణమి రోజున తులసీ కోటలో తులసీ మొక్కతో పాటు ఉసిరి కొమ్మ పెట్టి, తులసీ చెట్టు పక్కన రాధాసమేత కృష్ణుడి పటాన్ని పెట్టి పూజిస్తే పెళ్లికాని వారికి వివాహయోగం కలుగుతుందని పెద్దలు చెబుతారు. ఉదయాన్నే లేవడం. స్నానాలు చేయడం క్రమ శిక్షణగా మారుతుంది..

తులసీ కళ్యాణం:

కార్తీక మాసంలో తులసీ కళ్యాణం జరపడం విశేషం.. తులసీదేవి జన్మదినం కార్తీక పౌర్ణమి..ఈ రోజు లక్ష్మీదేవి అంశ అయిన తులసీ మొక్క వివాహం మహావిష్ణు రూపమైన అశ్వత్థవృక్షంతో జరపడం సంప్రదాయం(కొన్ని ప్రాంతాలలో ఉసిరిక కొమ్మ, చెరకుగడను కూడా అశ్వత్థా వృక్షానికి మారుగా వాడుతుంటారు). జన్మలో ఒకసారైనా ఈ కళ్యాణం చూసి తీరాలని పెద్దలు చెబుతారు..

శివ పూజలే ప్రత్యేకం:

కార్తీక మాసంలో ప్రతి సోమవారం శివుడి ఆరాధన విశిష్ట ఫలితాన్ని ఇస్తుందని పండితులు చెబుతున్నారు. నవంబరు 4న ఏకాదశి నాడు సత్యనారాయణ వ్రతం, 6న ద్వాదశి రోజు తులసీ పూజ చేస్తే ధన ప్రాప్తి, సమస్త సౌభాగ్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. 7న కార్తీక చతుర్ధశి(వైకుంఠ చతుర్ధశి) నాడు 365 దీపాలు వెలిగించి పూజలు చేస్తే ఏడాది పాటు చేసిన పూజా ఫలం సిద్ధిస్తుందట. ఇక 8వ తేది కార్తీక పౌర్ణమి నాడు శివాలయం ఎదుట దీపారాధన చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెబుతున్నారు. ఆరుద్ర నక్షత్రం రోజున, సోమవారం నాడు కార్తీక పున్నమి నాడు రుద్రాభిషేకం చేసి బిల్వదళాలతోనూ, రుద్రాక్షాల తోనూ పూజించిన వారికి అత్యంత సౌభాగ్యాలు సిద్ధిస్తా్తయని కార్తీక పురాణం చెబుతోంది..

దీపారాధన:

కార్తీక మాసంలో దీపారాధన చేయడం మహా మహోన్నతమైనది. శివాలయాల్లో లేదా గృహంలోనైనా తెల్లవారుజామున లేదా సాయంకాలంలో దీపారాధన చేస్తే దైవానుగ్రహం లభిస్తుంది. ఎవరైనా సరే కార్తీకమాసంలో తెలిసి లేదా తెలియకుండా ఎక్కడైనా దీపం పెట్టినా వారి సర్వ విధ పాపాలు హరిస్తాయని పురాణాల కథనం.. జ్ఞానం, మోక్షం, ఐహిక శ్రేయస్సు, శుభ ఫలితాలు కలుగుతాయని, కార్తీక దీప దానం వల్ల నరక ప్రాప్తి నివారణ కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్త్రీలకు విశేష ఫలప్రదం, బంగారు, దీపం, నవధాన్యాలు, అన్నం, మంచినూనె వంటి వాటిలో దేనిని దానం ఇచ్చినా ఐదోతనం బలంగా ఉంటుందని మహిళలు ప్రగాఢంగా విశ్వాసిస్తారు. ఇదే నెలలో వన భోజనాలు జరుగుతాయి. ఉసిరిక లేదా ఇతర చెట్ల కిందైనా భోజనం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదంటారు. అంతేకాదు వేకువ జామునే ఆచరించే చన్నీటి స్నానం వెనుక కూడా ఆరోగ్య సూత్రం దాగి ఉంది. ఉదయాన్నే కురిసే మంచులో, తొలిజాములో చేసే పూజాధికాలతో జీవనాడులు ఉత్తేజితమవుతాయని వైద్యులు తెలుపుతున్నారు..

దీపం..దోష నివారణ:

కార్తీక పౌర్ణమి నాడు దీపాలు వెలిగించడం ద్వారా కొన్ని రకాల దోషాలను నివారించుకోవచ్చనని కార్తీక పురాణం చెబుతోంది. రాహు దోషం తొలగిపోవాలంటే 21 దీపాలు, శని దోషం పోవాలంటే 9 దీపాలను వెలిగించాలని పండితులు చెబుతున్నారు. అలాగే గురు దోషానికి 33, దుర్గాదేవికి 9, ఈశ్వరునికి 11 దీపాలు, మాంగల్యదోషానికి 21, పుత్ర దోషానికి 51, సర్పదోషానికి 48, కాలసర్ప దోషానికి కళత్ర దోషానికి 108 దీపాలను వెలిగించడం మంచిదని పురోహితుల హితోక్తులు..దీపారాధనకు దూది ఒత్తులను ఉపయోగిస్తే వంశాభివృద్ధి, శుభ ఫలితాలు చేకూరుతాయని, అరటి, తామరవత్తులను ఉపయోగిస్తే పుత్ర శాపం తొలగి పాపాలు హరిస్తాయని నమ్మకం. కార్తీక పౌర్ణమి రోజు సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది గంటల మధ్య మాత్రమే మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించాలని సూచిస్తున్నారు..

కార్తీక దీపం..క్రాంతి స్వరూపం:

అంధకారాన్ని ఛేదించి వెలుగును ప్రసాదించే దివ్య జ్ఞాన మార్గం.. అందుకే "తమసోమా జ్యోతిర్గమయ" అని వేదం ఘోషించింది.. చీకటిని తిడుతూ కూర్చునే కన్నా ఓ చిన్న ఒత్తిని వెలిగించాలని పెద్దలు ఎప్పుడో ఉద్బోధించారు. గురువులు చెప్పిన మాటలకు అనుగుణంగా భావి తరాలకు నేటి తరం బాటలు వేస్తోంది. బుధవారం నుంచి ప్రారంభమయ్యే కార్తీకానికి మహిళలు సంప్రదాయాలకు పెద్దపీట వేసి స్వాగతం పలుకుతున్నారు..

వరిలో దోమ,ఆకుముడత తెగుళ్లకు నివారణ - ఏవో

అవుకు,అక్టోబర్25,ప్రభాతవార్త: అవుకు మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు మండలంలోని అన్నవరం గ్రామంలో మంగళవారం వరి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ వరి పైరును ప్రస్తుతం దోమ మరియు ఆకుముడత ఆశించడం జరుగుతుందని వీటి నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు.వరిలో దోమపోటు నివారణకు ముందుగా పంటలోని నీరంతా బయటకు పంపించి రెండు మూడు రోజులు పొలాన్ని ఆరబెట్టాలని అలాగే నత్రజని ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేయాలని తెలియజేశారు.దోమ ఉధృతి అధికంగా ఉంటే వేపనూనె 5మి.లీ.లు ఒక లీటర్ నీటికి లేదా డైనో ట్రైఫాన్ 0.5గ్రాలు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క దిగువ భాగంలో పడే విధంగా పిచికారి చేయాలని తెలియజేశారు.అలాగే వరిలో ఆకుముడత నివారణకు అసిఫైట్ 1.5గ్రా.లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని లేదా కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు 10కేజీల చొప్పున వేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ కుమార్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం

మిడుతూరు, అక్టోబర్25, ప్రభాతవార్త ; అంటరానితనానికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం పేదలు విముక్తి కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసినా ఫలితంగా భూసీలింగ్ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి పేదలకు భూపంపిణీ చేపట్టడం లేదని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 27, 28 తేదీల్లో బేతంచెర్ల మండలంలో రెండో మహాసభలు జరగనున్నాయన్నారు. 1934 సంవత్సరంలో నెల్లూరు జిల్లా అలగానిపాడులో పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించాడన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. ప్రజల కోసం పోరాడే మమాసభను జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయకార్మిక సంఘం అధ్యక్షుడు ఓబులేష్, లింగస్వామి, ప్రభాకర్, దేవన్న, సవారిమద్దిలేటి, రాముడు, రమేష్, గంగాలు తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరులో ఆధార్ క్యాంపు శిబిరంపై అగాహన

మిడుతూరు, అక్టోబర్25, ప్రభాతవార్త ; మిడుతూరు గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సచివాలయ ఆవరణలో జరిగే ఈ శిబిరాన్ని ముఖ్యంగా 15 సంవత్సరాల వయస్సు వారు సద్వినియోగం చేసుకోవాలని పీఎస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారి వెల్ఫేర్ అధికారి మధు, వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురురాజా పుట్టిన రోజు వేడుకలు

కోవెలకుంట్ల,అక్టోబరు 25,ప్రభాతవార్త : డాక్టరు గురురాజా జన్మదిన వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ పుట్టక పోయిన కేవలము ఇక్కడ విద్యను అభ్యసించాననే ఒక కారణముతో ఇక్కడి మిత్రమండలిని ఏర్పాటు చేసి వారి ద్వారా పేదలకు ఎంతో సహాయము చేసిన చేస్తున్న డాక్టరుగురురాజా జన్మదిన వేడుకలను టైటర్లు ఘనంగా నిర్వహించారు. స్థానిక టైలర్ల సంఘం అధ్యక్షుఉ అహమ్మద్‌వుశేని నేతృత్వము ఈ వేడుకలు చేపట్టారు. ఇందులో కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంత రము గురురాజా పేరున స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు బాలింతలకు, పండ్లు బ్రెడ్లు పంచారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించుకుందాం

పాణ్యం, అక్టోబర్25, ప్రభాతవార్త ; ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించుకుందామని ఆయా ఉద్యోగ సంఘాలనాయకులు పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ పాణ్యం మండలకేంద్రంలో బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య సీపీఎం పార్టీ యూటీఎఫ్, ఎస్టీయూ ఇద్యార్థి యువజన సంఘాలు ఆర్‌పీఎఫ్ఏఐ ఎఫ్‌బీ పార్టీ బీసీ సంఘాలన ఆయకులు, యాదవ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి దాదాపు 33 సంవత్సరాల నుంచి నిరంతరం విద్యార్థి యువజన సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపైన రాయలసీమ ప్రాంతం అభివృద్ధిపైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఉమ్మడి ఏపీలో 93 బీసీ కులాల ఐక్యవేదిక ఏర్పాటు చేసి బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర నాగరాజుకు ఉందన్నారు. 1998లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికై 2007లో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి 2007లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీమానా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఆ పోటీలో 44 మంది పోటీ చేయగా డాక్టర్ పోతుల నాగరాజు కేవలం 454 ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగిందన్నారు. కానీ నాటి నుంచి నేటివరకు బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయంపైన మాట్లాడుతున్న ప్రజా గొంతుక బీసీ నాగరాజు కావునా 203 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు లాంటి సామాజిక ఉద్యమ నేపథ్యం ఉన్నవారికి ఓటు వేస్తే శాసనమండలిలో మన వాడిని మన సమస్యలపైన మాట్లాడతారని చెప్పారు.

అట్లూరి రామ్మోహన్‌రావుకు కోసిగికి బంధం..

– 1959 నుండి 1966 వరకు కోసిగి పాఠశాలలో సైన్స్ టీచర్‌గా విధులు..

– నివాళ్లలర్పించిన కోసిగి హైస్కూల్ ఉపాధ్యాయ బృందం..

కోసిగి, అక్టోబరు 25, ప్రభాతవార్త : దేశంలో మొట్టమొదటి స్థానంలో ఉంటున్న రామోజీరావు గ్రూప్‌లకు, చెందిన మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త రామోజీరావుకు బాల్య మిత్రుడైన అట్లూరి రామ్మోహన్‌రావుకు కోసిగికి కూడా బంధం ఉన్నట్లు పలువురు గ్రామ పెద్దలు తెలియజేస్తున్నారు.. ఈయన కృష్ణా జిల్లా లోని పెదపారుపూడి గ్రామంలో జన్మించిన రామ్మోహన్‌రావు టీచర్ వృత్తిలో భాగంగా కోసిగి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 1959వ సంవత్సరంలో సైన్సు ఉపాధ్యాయుడిగా చేరి 1966 వరకు అనగా సుమారు 7 సంవత్సరాల పాటు కోసిగిలో విద్యార్థులకు విద్యను బోధించినట్లు పాఠశాల రికార్డులలో ఉన్నది..అప్పటి కోసిగి దొర సత్యనారాయణ దొర పాలనలో ఈయన ఉపాధ్యాయుడిగా పనిచేసారు.. అంటే దేశంలోని అత్యుత్తమ స్థాయిలో ఉంటున్న రామెజీరావు గ్రూప్ సంస్థలకు ఎండిగా వ్యవహరించిన ఈయన కోసిగి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించడం ఎంతో గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామంలోని పెద్దలు తెలుపుతున్నారు.. కాగా ఇక్కడ ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి 1975వ సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామ చేసి రామోజిరావు స్థాపించిన పలు గ్రూప్‌లకు ఎండిగా వ్యవహరించడం జరిగింది.. కాగా ఈయన ఇటీవల అక్టోబరు 22వ తేదిన హైదరాబాద్‌లో మృతి చెందడంతో మంగళవారం కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులందరు అట్లూరి రామ్మోహన్‌రావుకు శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లలర్పించారు..

లారీ వర్కర్స్‌కు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి

బేతంచెర్ల,అక్టోబర్25,ప్రభాతవార్త: రవాణా రంగంలో పనిచేస్తున్న లారీ కార్మికులకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని లారీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ వర్కర్స్ కరోనా కాలం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్న లారీ డ్రైవర్లు,క్లీనర్లు,సహాయకులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు కొత్త కొత్త జీవోలు తెస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు.లారీ ఓనర్లకు కిరాయిలు లేక కిస్తీలు,ట్యాక్స్‌లు కట్టలేక లారీలకే ఉరివేసుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితి డ్రైవర్లకు దాపురించే స్థితి వస్తుందని దీని పై ప్రభుత్వం దృష్టిసారించకపోతే ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు.కార్మిక సంఘాలు పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.లారీడ్రైవర్లకు నెలకు కనీసవేతనం రూ.26వేలు, ఈపీఎఫ్,ఈఎస్ఐ పింఛన్ సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.లారీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సాధిక్ హుస్సేన్,అధ్యక్షులు యల్లయ్య,యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

పాములపాడు టౌన్,అక్టోబరు25,ప్రభాతవార్త : స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియ నంద్యాల జిల్లా కార్యదర్శి రణధీర్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు,మంగళవారం పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు.10 నెలలకు తరబడి స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు పెండింగల్ ఉండడంతో స్వచ్ఛభారత్ కార్మికులు జీవనం కష్టతరంగా మారి అప్పుల ఊబిలో కూరకపోయినట్లు తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వచ్ఛభారత్ కార్మికులకు వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరారు.సమావేశంలో ఏపిరైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు నాగన్న,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

పత్తికొండ,అక్టోబరు 25,ప్రభాతవార్త : చదువుకున్న చదువుకు తగ్గట్లుగా ఉద్యోగాలు కావాలంటూ చెప్పులు అరిగేటట్లుగా తిరుగుతున్నటువంటి నిరుద్యోగులు నేడు జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల నందు ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం 10గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టాటా కంపెనీలో భాగమైన హోల్ సేల్ టెక్నాలజీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వస్తారన్నారు. అలాగే డిగ్రీ పాసైనా లేదా ఫెయిన్ అయిన విద్యార్థులు కూడ ఈ జాబ్‌మేళాకు అర్హులని ఈ జాబ్‌మేళా నిర్వహించడంతో నియోజకవర్గంలోని అనేక మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి కలుగుతుందాన్నరు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకుని సర్టిఫికేట్లు తీసుకొచ్చి ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. జాబ్‌మేళాలో ఉద్యోగం వచ్చిన వ్యక్తికి రూ.16వేలు జీతం ఉంటుందని అదికాకుండ వారి నైపుణ్యాన్ని బట్టి రూ.2వేల నుండి రూ.2500లు వరకు జీతం పెరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ సూర్యచంద్రను సంప్రదించాలన్నారు.

'30లిక్కర్ బాటిళ్లు స్వాధీనం- ఎస్ఐ'

ఎర్రగుడి(కొలిమిగుండ్ల), అక్టోబరు 25, ప్రభాతవార్త : మండలంలోని ఎర్రగుడి గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిలో బ్రిడ్జి కింద అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి నిర్వహించినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈమేరకు గ్రామానికి చెందిన మెడసరి గంగరాజు అక్రమంగా క్వాటర్ బాటిళ్లు విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడి చేసి, అతని వద్ద ఉండి 30లిక్కరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'మండలంలో ఘనంగా దీపావలి సంబరాలు'

కొలిమిగుండ్ల, అక్టోబరు 25, ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం దీపావలి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు లక్ష్మీ పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో దీపావలి వెలుగులు సంతరించుకున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు కొనుగోళు చేసి వాటిని వెలిగిస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇంటి ప్రాంగణాలను దీపాలతో అలంకరించి దీపావలి సంబరాలు నిర్వహించారు. వివిధగ్రామాల్లో ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో దీపావలి వేడుకలు జరుపుకున్నారు. చిన్న,పెద్ద తేడాలేకుండా టపాసులను పేల్చుతూ వేడుకలు నిర్వహించారు. మహిళలు ఇళ్లముందు ప్రత్యేక దీపాలతో అంకరించి దీపావలి వేడుకలు జరుపుకున్నారు.

బ్రహ్మానందాచారికి ఉత్తమ సేవా నంది పురస్కారం

బనగానపల్లెరూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త: మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మానందాచారిని కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ వారు ఉత్తమ సేవా నంది పురస్కారంతో సత్కరించారు.మంగళవారం పలుకూరు రామాలయం నందు ప్రొద్దుటూరు చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు లాయర్ చక్రవర్తి తదితరులు బ్రహ్మానందాచారికి నంది పురస్కారాన్ని అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా లాయర్ చక్రవర్తి మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా బ్రహ్మానందాచారి జేకేఆర్ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటుచేసి దాని ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు అభినందించారు.ఇప్పటి వరకు 900ల వరకు సేవా కార్యక్రమాలు పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు.బ్రహ్మానందాచారి సమాజ సేవకు గుర్తింపుగా తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 2022 విశిష్ట సేవా పురస్కారాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.బ్రహ్మానందాచారి తనను సత్కరించిన లాయర్ చక్రవర్తి మరియు మనం ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్ యక్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ ఆకుమల్ల శ్రీనివాసులు,రమణ, నాని,పలుకూరుకు చెందిన బాలహనుమంతు,కె.ఇ.వెంకటసుబ్బయ్య గౌడ్,వై.దావీదు,సింగర్ మధులేఖ, రామాలయం భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

మహానంది, అక్టోబర్ 25, ప్రభాతవార్త: మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామానికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చ క్రపాణిరెడ్డి వస్తున్నట్లు మహానంది మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా అబ్బిపురం గ్రామానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

ఘనంగా గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన

వెల్దుర్తి,అక్టోబర్25,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తిలో సోమవారం అల్లిపీరాస్వాముల భజనమందిరంలో శ్రీ గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాది భక్తుల సమక్షంలో స్వామి వారి గంధమహోత్సవం పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు.అదేవిధంగా మంగళవారం ఆరాధన మహోత్సవం సద్గురు గాజి హుసేన్ పీరాస్వాముల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పరమత సహనం కల్గి ఉండాలన్నారు.నిరుపేదలను ఆదుకోవాలన్నారు.అన్నదానం చేయడం ఉత్తమం అన్నారు.ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేఘనాథ్‌రెడ్డి,నారాయణ,వెల్దుర్తి గురుకుల కమిటీ మేనేజర్ కామేశ్వరయ్య, ప్రధానకార్యదర్శులు గొట్ల ఓమేంద్రబాబు,గొట్ల శ్రీశైలవాసు,గొట్ల శాంతమ్మ,ఉపకార్యదర్శులు గొట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మికుల నిధులను వారి సంక్షేమానికే వెచ్చించాలి

– రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

బేతంచెర్ల,అక్టోబర్25,ప్రభాతవార్త: రాష్ట్రంలో భవన కార్మికుల సంక్షేమ నిధిని వారి సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని రాష్ట్ర భవన కార్మికుల సంఘం కార్యదర్శి నరసింహారావు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక జీవీఆర్‌జీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు సంఘం మండల అధ్యక్షులు నూర్ అహమ్మద్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది.గతంలో ఎన్నో పోరాటాలు చేయడం వల్ల ఏర్పాటైన భవన కార్మికుల సంక్షేమ నిధిని ప్రస్తుత ప్రభుత్వం తన ఇతర అవసరాల కోసం మళ్లించడం సరైందికాదన్నారు.కరోనా సమయంలో కేరళ రాష్ట్రంలో ప్రతి భవన కార్మికుడి కుటుంబానికి రూ.7500ల ఆర్థిక సహాయం అందిస్తే రాష్ట్రంలో ఉపాధి కరువైందన్నారు.ఇసుక ధరలు అధికంగా ఉండడంతో పేద ప్రజలు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టకపోవడం జరుగుతుందన్నారు.దీంతో భవన కార్మికుల కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని నరసింహారావు అన్నారు.ఇప్పకైనా ప్రభుత్వం భవన కార్మికుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించి వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని అలాగే కార్మికులందరికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని భారీఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు యల్లయ్య,వై.బి.వెంకటేశ్వర్లు,భవన కార్మికుల జిల్లా కార్యదర్శి బాలవెంకట్,అధిక సంఖ్యలో కార్మికులు,నాయకులు పాల్గొన్నారు.

ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాలలో ఆధార్ అప్‌డేటేడ్ క్యాంప్

వెల్దుర్తి,అక్టోబర్25,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి మెయిన్ పాఠశాలలో మంగళవారం ఆధార్ అప్‌డేటేడ్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్‌లో విద్యార్థులు తమ ఆధార్‌ను అప్‌డేట్ చేస్తుండగా ఎంఇఓ ఇందిర ఆకస్మికంగా తనిఖీచేశారు.ఆధార్ అప్‌డేటేచేస్తున్న సచివాలయం ఉద్యోగులతో ఆమె మాట్లాడారు. ఎంఇఓ పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు,వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు

దళిత పొలాలలో సర్వేను అడ్డుకున్న రైతులు, ప్రజాసంఘాలు

నందికొట్కూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త: మద్దిగట్ల పొలిమేరలో ఎంతో కాలంగా దళితులు సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేయడాన్ని రైతులు,రపజా సంఘాల నాయకులు అడ్డుకున్నారు. మంగళవారం తహాసిల్దార్ ఆదేశాల మేరకు సర్వేయర్, వి.ఆర్.ఓ.లు

సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

తుగ్గలి,అక్టోబరు 25,ప్రభాతవార్త : ఈ నెల 30,31న ఎమ్మిగనూరులో జరిగే సీఐటీయు మహాసభలను ప్రతి ఒక్క కార్మికుడు విజయవంతం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో సీఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో జరిగే సీఐటీయు మహాసభలకు ప్రతి కార్మికుడు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సీఐటీయు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు తలారి రామాంజినేయులు,రైతు సంఘం అధ్యక్ష కార్యధర్శులు శ్రీనివాసులు,కొండారెడ్డి,సీఐటీయు మండల కమిటీ అధ్యక్షులు రంగస్వామి,మండల కార్యధర్శి ప్రతాప్ పాల్గొన్నారు.

సీఐటీయు మండల కమిటీ ఏర్పాటు :- సీఐటీయు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీఐటీయు జిల్లా కార్యధర్శి నాగేశ్వరావు తెలిపారు. మండల కమిటీ అధ్యక్షులుగా రంగస్వామి,కార్యధర్శి ప్రతాప్,సభ్యులుగా అంజి,షకీనా,రంగమ్మ,లింగమయ్య,కాంతమ్మ, రమేష్, ఈశ్వరప్ప, రామకృష్ణ, నరసింహ, శ్రీను, రామయ్య, ఆనంద్ తదితరులు ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,రైతు సంఘం అధ్యక్ష కార్యదరు శ్లు శ్రీనివాసులు,కొండారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా పంచాయితీ ఈ కంప్యుటర్ల సంఘం అధ్యక్షులుగా విజకుమారరెడ్డి

కోవెలకుంట్ల,అక్టోబరు 25,ప్రభాతవార్త : ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన నంద్యాల జిల్లా ఈ పంచాయితీ కంప్యుటర్ల సంఘం జిల్లా అద్యక్షులుగా కోవెలకుంట్లకు చెందిన విజయకుమారరెడ్డి అందరు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నెల 24వ తేదిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న నన్నూరు గ్రామ పంచాయితీలో సమావేషము నిర్వహించారు. ఇందులో బాగంగా ఎపి ఈ పంచాయితీ కంప్యుటర్ల ఆపరేటర్స వేల్ఫేరు సొసైటీ రాష్ట్ర పిలుపుతో నూతన ంగా ఏర్పడిన నంద్యాల జిల్లాకు ఈ పంచాయతీ కంప్యుటర్ల సంఘం అద్యక్షులుగా కోవెలకుంట్ల పంచాయితీ లో పని చేస్తున్న బి.విజయకుమారరెడ్డి అద్యక్షులు ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.అలాగే సెక్రటరీగా పాణ్యంకు చెందిని మహమ్మద్ రఫీ. ఉపాద్యక్షులుగా శిరువెల్లకు చెందిన నయూమ్ భాష,ను, ట్రెజరర్గా యాల్లూరుకు చెందిన సురేష్బాబును,.మెంబర్లుగా యం.వాజిద్, యంఒబులేసు, శ్రీనివాసులు,మహేంద్రరెడ్డి,లను ఎన్నుకున్నారు.

నాడు ఒక బ్యాంకు అయన నిత్య కృషితో నేడు బీమయ్య బ్రాంచీలు మూడు

బ్యాంకు వ్యవస్థపకుల స్వర్గీయ సముద్రాలనారాయణశెట్టి (భీమయ్య

కోవెలకుంట్ల,అక్టోబరు ప్రభాతవార్త : బ్యాంకులంటే గతంలో ఒక విదమైన అనుమానాలు ఉండేవి అలాంటి అపవాదాలను రూపిమాపి ఏకంగా ప్రభుత్వం రంగ బ్యాంకులకు ధీటు కేవలము రూ 5700సేర్ దనముతో ఏర్పాటు చేసినన భీమయ్య బ్యాంకు యన నిత్యకృషితో నేడు శాకోపశాఖలుగా విస్థరించి ఏకంగా భీమయ్య బ్యాంకు ముందు ప్రభుత్వం రంగ బ్యాంకులు దిగదడుపే స్థాయికి తెచ్చిన వ్యక్తి స్వర్గీయ సముద్రాల నారాయణశెట్టి(భీమయ్య) పూర్తి వివరాలోకి వెళ్లితే రేనాడు ప్రాంతమంతా 1967 సమయంలో ప్యాక్షన్ పెత్తందారి వ్యవస్థ సమయంలో సముద్రాల నారాయణశెట్టి(భీమయ్య) మదిలో ఒక ప్రవేటు బ్యాంకు ఏర్పాటు చేయాలని తలంపుతో 28మందితో కేవలము రూ 5700సేర్ దనములో కోఅపరేటవ్ టౌన్ బ్యాంకు చిన్న ఇంట్లో ఏర్పాటు చేశారు. అయితే బ్యాంకులు మనుగడ సాగించాంటే ముఖ్యంగా ప్రవేటు బ్యాంకులు నమ్మకము ఉండాలి.అలాంటి నమ్మకము భీమయ్య రేనాటి ప్రజలకు కలిగించారు. అందదులో బాగంగను 1967లో బ్యాంకు ఏర్పాటు చేశారు.రేనాడు అదిపత్య పోరు ప్యాక్షన్ సమయంలో ఎవరితో వివాదము లేకుండ నాటి 2020నాటి వరకు రాజకీయాలకుఅతీతంగా ముందుకు సాగారు. అయితే అయన నిత్య కృశీవలుడు.అందుకే టౌన్ బ్యాంకు అనే పేరుకు బదులుగా బీమయ్య బ్యాంకుగా పేరొందింది. 1967నుండిచనిపోయే వరకు కూడా చైర్మన్గా కొనసాగారు.అయితే నాడు కేవలము ఒక బ్యాంచీ రూ 5700సేర్తో ప్రారంబించిన బ్యాంకు నేడు బ్యాంకు సొంత నిదులే రూ 11కోట్లు నంద్యాలో రెండు బ్యాంచీలు ఏర్పాట్లు చేశారు. నంద్యాల 2013లో బైరుమల్ వీదిలో బ్యాంచీ ఏర్పాటు అనంతరము కేవలము మూడు సంవత్సరాల కాలంలోనే బాలాజీ కాంప్లెకున్న వీదిలో 2016లో మరో బ్యాంచీని కూడా ఏర్పాటు చేశారు.అయితే అయన నేటికి అమరుడు కాకపోయి ఉంటే బనగానపల్లెఓ మరొక బ్యాంచీనీ ఏర్పాటు చేయాలని అలోచించేవాడని అయన వంశీలు కుమారుడు శ్రీనివాసులు అంటున్నారు.మారిన కంప్యుటరు కాలమును బట్టి రిజర్వు బ్యాంకు అనుమతి పొంది అ బ్యాంకు నిబందనలు ప్రకారము సేవలు విస్తృతము చేయగా అయనకు రిజర్వు బ్యాంకు గవర్నరు అవార్డును కూడా అందించారు.రిజర్వు బ్యాంకు నిబందన ప్రకారము నేడు బ్యాంకు టన్నోవరు ఏడాదికి రూ 786కోట్ల 58లక్షలు దాకా ఉందని అంటున్నారు. అలాగే లావాదేవీలు ఏకంగా 1600కోట్లు దాటాయి. ఇందులో వ్యవసాయ అవసరాలకు 24కోట్లు,గృహ రుణాలు రూ 42కోట్లు, చిన్న వ్యాపారుకలు రూ 19కోట్లు,ఇతర రుణాలు 2కోట్లు దాకా ఇస్తున్నారు. ఇలాంటి తరుణము విదివక్రీకరించి భీమయ్య గుండెపోటుతో 22-7-2020న అమరుడు కావడము జరిగింది.దీనితో బ్యాంకును గత రెండు సంవత్సరాలనుండి భీమయ్య వంశీలు పడిపించడము ఏ మాత్రము లావాదేవీలు తగ్గలేదు. ఇలాంటి తరుణంలో అద్యక్షన ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడము జరిగింది. దీనితో 52 సంవత్సరాల పాటు ఎలాంటి వివాదము లేకుండా ఎన్నిక అవుతూ వస్తున్న భీమయ అకాల ం మరణము అనంతరము అయన వంశీలే రెండు సంవత్సరాల నుండి చైర్మన్గా కొనసాగతున్నారు. అయిన కూడ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగలేదు. ఈ తరుణంలో డైరెక్టర్ల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే 55సంవత్సరాల నుండి వారి పాలనలో ఎలాంటి వదుదుడుకులు లేకుండా సాగిన కోవెలకుంట్ల కోఅపరేటవ్ బ్యాంకు సేవలు వారి వద్దనే ఉంచితే ఇక్కడి ప్రజలకు ఖాతాదారులకు మరిన్ని సేవలు అందడముతో పాటు స్వర్గీయ బీమయ్య అశయాలు కూడా వారితో నెరవేరుతాయని ఖాతాదారులు అంటున్నారు.

నకిలీ పత్తి విత్తనాల వల్ల పంట నష్టపోయిన

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఎదుగుదల లేని పత్తి పంటను పరిశీలిస్తున్న ఏపీ రైతుసంఘం నాయకులు

పాణ్యం, అక్టోబర్25, ప్రభాతవార్త ; పాణ్యం మండలంలోని కొణిదేడు, భూపానపాడు, నెరవాడు గ్రామాల్లో వేదా సీడ్స్, తడాఖా, ప్రభాత్ సీడ్స్ కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలు నాటి 150 రోజులు గడిచినా ఇప్పటివరకు పూత, కాపు, కాయలు రాక పంట నష్టం జరిగింది. పంట నష్టం జరిగిన గ్రామాట్ల మంగళశారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నంద్యాల జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, సీఐటీయూ నాయకులు భాస్కర్, రైతుసంఘం నాయకులు సుబ్బరాయుడు పొలాల్లో పర్యటించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి సమస్యను వ్యవసాయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేయడం వల్ల పాణ్యం మండలంలో సుమారు 1500 ఎకరాల్లో 250 మంది రైతులు పంటలు సాగు చేసి నష్టపోయారన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి అప్పుల పాలయ్యారన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని మండలంలోని పత్తి పంట వేసిన ఆమాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తతో పరిశీలన జరిపి నష్టఆనికి గల కారనాలను అంచనా వేయించాలన్నారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.70 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంటలబీమా వర్తింపజేయాలన్నారు. విత్తనాలు అమ్మిన కంపెనీపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీత్కుమార్రెడ్డి, రాజు, వెంకటేశ్వర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొన్న కారు - ఆటో డ్రైవర్కు రక్తగాయాలు

- స్పీడ్ బ్రేకర్లు లేనందునే వరుస ప్రమాదాలు

వెల్దుర్తి,అక్టోబర్25,ప్రభాతవార్త : స్థానిక పోలీస్స్టేషన్ పరిధిలోని రామళ్లకోట రోడ్డులో గల బ్రిడ్జి వద్ద సోమవారం ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ ప్రభాకర్రెడ్డి నుదురుపై రక్తగాయాలు అయ్యాయి.కారు ముందు భాగం,ఆటో సైడ్ డోర్ దెబ్బతిన్నాయి.ఇటీవల కోట్లాది రుపాయలు వెచ్చించి వెల్దుర్తి నుంచి రామళ్లకోటకు డబుల్ రోడ్డు వేశారు.అయితే 1వ వార్డు సమీపంలో ప్రారంభమయ్యే రామళ్లకోట రోడ్డులో గల బ్రిడ్జికి ముందు ఎల్లమ్మ దేవాలయంకు,రామళ్లకోటకు,పశులోని దేవాలయంకు,పాతబస్టాండ్కు,వెల్దుర్తి పట్టణంలోకి రహదారులు 5 ఉన్నాయి.5 కూడళ్లు కలిసే ప్రాంతం ఇది ఇక్కడ ఆర్అండ్బి అధికారులు స్పీడ్బ్రేకర్లు వేయడం మరిచారో లేక ఏమో వారికే తెలియాలి.ఇదే దారిలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా,ఆటోలు,ఇప్పుడు కారు-ఆటోను ఢీకొన్న ప్రమాదాలు జరిగాయి.రాత్రి వేళల్లో బ్రిడ్జి ప్రక్కన ఇళ్లలోకి వాహనాలు అతివేగంతో దూసుకొచ్చే ప్రమాదం లేకపోలేదు.ఇక్కడ తప్పనిసరిగా వేగనిరోధకములు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సమీప కాలనీవాసులు,ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా 360వ సాదాకలి ఉరుసు

హొళగుంద,అక్టోబరు 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని నెరణికి గ్రామంలో వెలసిన హజరత్ సాదాకలి తాత 360వ ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినట్లు ముజావర్ ఎం మహబూబ్ భాషా,ఎం జిలాని సాహెబ్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వేకువజామున 5గంటలకు దర్గా ముజావర్లు మహబూబ్ భాషా, జిలానిసాహెబ్ల ఆద్వర్యంలో భక్తిశ్రద్ధలతో గంధం కార్యక్రమం నిర్వహించారు. గంధం కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఫాతేహాలు,మొక్కుబడులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు దర్గా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉరుసు సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

జయరాం అన్న ఆశీస్సులతో సినిమాలో నటిస్తున్న - వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ

చిప్పగిరి,అక్టోబరు 25,ప్రభాతవార్త : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్న ఆశీస్సులతోనే సైకిల్ చంద్ర అనే సినిమాలో ఒక ప్రముఖ పాత్రలో నటిస్తున్నానని వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. మంగళవారం గుమ్మనూరు గ్రామంలోని వారి స్వగహంలో విలేకర్లతో మాట్లాడుతూ బషీర్ ఆలూరి దర్శకత్వంలో రవి ప్రకాష్రెడ్డి నిర్మాతగా అరుణ్కుమారి పిలిం బ్యానర్పై సైకిల్చంద్ర సినిమాను భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తున్నారన్నారు. సినిమా తొలి పోస్టర్ను మంత్రి జయరాం అన్న చేతుల మీదుగా ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉందనన్నారు. తొలి ముహూర్తపు షాట్ను గుంతకల్లు హనుమాన్ జంక్షన్ ఆంజనేయస్వామి గుడి దగ్గర పూజా కార్యక్రమాలతో ప్రారంభం అవుతుందన్నారు. మన ప్రాంత హావభావాలు,అభిరుచులకు అనుగుణంగా ప్రతిఒక్కరు మెచ్చుకునేలా ఉండాలని మంత్రి జయరామన్న సూచించారన్నారు. ఎప్పటి నుంచో సినిమాలో ఏదో ఒక పాత్ర చేయాలనే ఒక ఆలోచన ఉండేదని,ఇప్పుడు ఆ వెంకటేశ్వర స్వామి కటాక్షంతో సైకిల్ చంద్ర సినిమాలో ప్రముఖ పాత్ర పోషించినాయం చేస్తానన్నారు. తొలి ప్రాధాన్యత వైసిపి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ జయరాం అన్న అడుగుజాడల్లో నడుస్తూ జగనన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి మా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు అభిమానులు పాల్గొన్నారు.

పరిగెత్తడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చు

మాట్లాడుతున్న ఎస్ఐ చంద్ర

ఎం.తాండ(మంత్రాలయం),అక్టోబర్ 25,ప్రభాతవార్త: మనుషులు పరిగెత్తడం వలన అరోగ్యంగా ఉండవచ్చని మాధవరం ఎస్ఐ చంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.తాండ గ్రామంలో గ్రామ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ వెల్ఫేర్ గ్రూప్ సభ్యులు ఈ పరుగును నిర్వహించడం అభినందనీయమన్నారు.గ్రామం నుండి సుమారు 5 కి.మీ పరుగులో గ్రామస్తులు అందరూ పాల్గొనడం చాలా మంచిదన్నారు.దీపావళి పర్వదిన ం సందర్భంగా ఈ 5కె పరుగు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతిరోజు పరిగెత్తడం,నడవడం తప్పకుండా చేయాలని ఎస్ఐ ప్రజలకు సూచించారు.అంతకుముందు గ్రామ వైసిపి నాయకులు కరణం గోపాల్రావు,నారాయణ నాయక్,లోక్యానాయక్లు జెండా ఊపి ఈ పరుగును ప్రారంభించారు. వెంకటేష్ నాయక్,రాజు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చద్దు

- ఎన్టియఫ్ రాష్ట్రకార్యదర్శి కొమ్మివుశేనమ్మ

పాములపాడు రూరల్,అక్టోబరు25,ప్రభాతవార్త : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకబడి పోతారని ఎన్టియఫ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్మి వుశేనమ్మ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వేంపెంట చెంచుగుడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు.గిరిజనులను ఆభ్యున్నతి కోసం రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఏర్పాటు చేసిన కమీషన్ను తక్షణమే రద్దు చేయాలన్నారు.ఎస్టీ జాబితాలో వాల్మీకి కులస్థులను చేర్పును రద్దు కోరుతూ ఎస్టీ కమీషన్కు వినతులు అందచేస్తామని ఆమె తెలిపారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

ఆస్పరి,అక్టోబరు 25,ప్రభాతవార్త : గత నెల రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల పంటలు వేసి నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు,మండల కార్యవర్గ సభ్యులు బాలకృష్ణలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ రమణబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు వల్ల సజ్జలు,కంది,టమోటా తదితర పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందని పంట పోలాల్లో వర్షాపునీరు నిల్వ ఉండడం వలన ఉల్లి పంట,పత్తి కాయలు కుళ్లిపోయయాని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో సచివాలయ వ్యవస్థ,రైతు భరోసా కేంద్రాలలో పని చేస్తున్న రెవిన్యూ,వ్యవసాయ అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయిలో పంట పోలాలను పరిశీలిస్తే నష్టం అనేది అంచనా వేయడానికి అవకాశం ఉంటుందనన్నారు. వర్షాల వల్ల దెబ్బతిని నష్టపోయిన ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు రూ.50వేలు పత్తి,వేరుశనగ,టమోటా తదితర పంటలకు ఎకరాకు రూ.30వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ అధికారి రామాంజనేయులు,చిన్న సుంకన్న,మల్లేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం

మాట్లాడుతున్న సెవెన్హిల్స్ ఆసుప త్రి చైర్మన్ మారుతి కుమార్

నంద్యాల క్రైం,అక్టోబర్25, ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల సబ్డివిజన్ పోలీస్శాఖ అధ్వర్యంలో రెడ్క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈనెల 26 నుంచి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయాల్సిందిగా పోలీస్ సిబ్బందికి యువతకు ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి పిలుపునిచ్చింది. మంగళవారం సెవెన్హిల్స్ ఆసుపత్రిలో రెడ్క్రాస్ వైస్చైర్మన్ మారుతి కుమారు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి నంద్యాల బ్రాంచి, నంద్యాల పోలీస్శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలోపాల్గొనాలని పిలుపునిచ్చారు.ముందుగా ఈకార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి ప్రారంభించిన అనంతరం సబ్డివిజన్ పోలీస్ అదికారి మహేశ్వర్రెడ్డి పర్యవేక్షిస్తారు. కర్నూలు రెడ్క్రాస్ బ్లడ్ బ్యాంకుమెడికల్ ఆఫీసర్ డా.కుమార్ స్వామిరెడ్డి, నంద్యాల బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసరు డా.శేషారత్నం, సిబ్బంది సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రేజరర్ నాగేశ్వర్రావు, ఇసి సభ్యులు ఉస్మాన్, నాగేశ్వర్రెడ్డి పాల్గొంటారు. రెడ్ క్రాస్ అద్వర్యంలో దానం చేసిన స్వచ్ఛంద రక్త దాతలకు గవర్నర్ సంతకం ఉన్నప్రశంస పత్రం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కోటి వెలుగులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి,అక్టోబర్25,ప్రభాతవార్త : దీపావళి పండుగతో ప్రతి ఇంట కోటివెలుగులు విరబూ యాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మనసారా ఆ భగవంతున్ని కోరుకున్నట్లు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.కర్నూలులోని తన స్వగృహంలో దీపావళి పండుగను పురస్కరించుకొని ఆమె కంగాటి వాసంతమ్మ,చిన్నారులు, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దీపాలు వెలిగించి ప్రత్యేకపూజలు చేశారు.

నూతన స్వగృహంలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,అక్టోబర్25,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలతో కలిసి నూతన స్వగృహంలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చెడు అనే చీకటిని పారదోలి మంచి అనే వెలుగును నింపి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని కోరుకుంటున్నానని చెప్పారు.

'మొబైల్ అధార్ కేంద్రాలు ఏర్పాటు ..'

అధార్ క్యాంప్ను ప్రారంభిస్తున్న ఎంపిడిఒ,తహశీల్దార్

కొలిమిగుండ్ల, అక్టోబరు 25, ప్రభాతవార్త : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సచివాలయం-1లో మొబైల్ అధార్ క్యాంపును మంగళవారం అధికారులు ప్రారంభించారు. ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ ధోనీ ఆల్ఫ్రెడ్, మండల విధ్యాధికారి జిలానీ భాషా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మొబైల్ అధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి నుండి ఈనెల 31వరకు ఈ అధార్ కేంద్రాలు కొనసాగుతాయని అన్నారు. మండలంలోని నందిపాడు, బెలుం, బి.ఉప్పలూరు, పెట్నికోట గ్రామాల్లో ఈ మొబైల్ అధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం ధర్నా..

ఆర్ఐకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

కోసిగి, అక్టోబరు 25, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్ట పరిహారం అందించాలని కోరుతూ సిపియం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించారు.. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, పూజారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఖరీఫ్లో రైతులు పత్తి, ఉల్లి, మిరప, వేరుశనగ పంటలు సాగు చేయడం జరిగిందన్నారు..ఈ పంటల సంబందించి ఎకరానికి రూ.30వేల నుండి రూ.80వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు..అయితే అక్టోబరు నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల అలాగే నకిలీ విత్తనాలు, ముఖ్యంగా పంటలపై వచ్చిన తెగుళ్ల వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు.. దీంతో దిగుబడి రాక రైతులు పంటలకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.. ఈలాంటి క్లిష్టతర పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకునే నిమిత్తం ప్రతి రైతుకు ఎకరానికి రూ.50వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు.. సిఐటియు మండల కార్యదర్శి రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, నాగేంద్ర, రైతులు హనుమంతు, తాయన్న, చింతకుంట ఈరన్న, హంపమ్మ, జంపాపురం తాయన్న, ఐరన్గల్ వీరేష్, భూంపల్లి రామకృష్ణ, హనుమంతు, నీలకంఠప్ప, అర్లబండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు..

బొందిమడుగులో ఉచిత పశువైద్య శిబిరం

పత్తికొండ,అక్టోబరు 25, ప్రభాతవార్త : రిలయన్స్ ఫౌండేషన్ మరియు పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో పశువులకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవిప్రకాష్రెడ్డి పాల్గొని పశువులకు ఉచిత వైద్యం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిప్రకాష్రెడ్డి మాట్లాడుతూ గొర్రెల్లో ముఖ్యంగా నీలినాలుక రోగం ఎక్కువగా ఉన్నప్పుడు జబ్బు వచ్చిన గొర్రెను మంద నుండి వేరు చేయాలన్నారు. ఇది దోమ కాటు నుండి వ్యాపిస్తుందన్నారు. కాబట్టి గొర్రెల మంద చుట్టూ పొగ పెట్టి దోమలు రాకుండ చేసుకోవాలన్నారు. వ్యాధి నివారణకు సెప్టిఫర్ మరియు మెలోనేక్ ప్లస్ టీకాలు వాడాలన్నారు. గొర్రెల్లో గిట్టవ్యాధి వచ్చినట్లయితే మిగతా గొర్రెలతో కలవకుండ తగిన వసతి కల్పించి పెన్సిలిన్ మరియు మెలోనేక్స్ అనే టీకాలు క్రమం తప్పకుండ 5రోజులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో 210పశువులకు ఉచితంగా వైద్యం అందించినట్లు తెలిపారు. అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎం ప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వినయ్కుమార్, గోపాలమిత్ర పూలరంగడు,జయన్న,రంగస్వామి,సుంకన్న,రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి నారాయణ,రైతులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

:మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఆదోని,అక్టోబరు 25,ప్రభాతవార్త : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక విధానా

వార్త ప్రభావం
మురికి నీటి నుండి మోక్షం

మురికి నీటి బయటకు తోడిస్తున్న ఈఓ

కోవెలకుంట్ల,అక్టోబరు 25,ప్రభాతవార్త : మేజరు పంచాయితీలోని గాందీనగరు వార్త ప్రభావముతో మురికి నీటి నుండి ఎట్టకేలకు మోక్షం లబించింది. వివరాలలోకి వెళ్లితే ఇటీవల 15 రోజుల పాటు ఎడతెరపి లేకుండ కుండ పోత, అతిబారీ వర్షాలు కురిశాయి దీనితో లోతట్టు ప్రాంతాలు అన్ని చెరువులను తలపించాయి. అందులో బాగంగా పట్టణంలోని గాందీనగరులో వర్షపు నీరు నిల్వ ఉండటముతో విషజ్వరాలు ప్రభలుతున్నాయని వార్త ప్రదానం ప్రచురించింది. దీనికి స్పందించిన పంచాయితీ కార్యనిర్వాహణాదికి ఈఓపిఆర్డితో కలిసి గాందీనగరులోని మురికి నీటిని అయిల్ ఇంజనులను ఏర్పాటు చేసి వర్షపు మురికి నీటి డ్రైనేజి ద్వారా అరుబయటకు పంపే కార్యక్రమము చేపట్టారు.

నిభంధనలకు విరుద్ధంగా నిల్వ ఉన్న బాణసంచా పట్టివేత

నందికొట్కూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త: పట్టణంలోని ఓ దుకాణంలో నిభంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వ ఉన్న సమాచారం అందడంతో దాడులు చేసి దాదాపు రూ.1లక్ష రూపాయలు విలువ చేసే స్టాకును సోమవారం స్వాధీనం చేసుకున్నట్లుగా పట్టణ సి.ఐ. విజయబాస్కర్ తెలిపారు. దీపావళి సంధర్భంగా దుకాణాలు పెట్టుకునేందుకు పై అధికారులు అనుమతి ఇస్తు నిర్దేశించిన ప్రాంతంలోనే అమ్మకాలు చేయాలని ఆదేశించారు. దాని ప్రకారం స్మశాన వాటికకు వెళ్ళే ప్రాంతంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఏర్పాటు చేశారు. అయితే రవీంద్ర అనే వ్యక్తి నిభంధలను పాటించక మిదుతూరు రోడ్డులోని తన దుకాణంలో స్టాక్ నిల్వచేసి అమ్మకాలు చేస్తుండడంతో పట్టుకున్నామని స్టాకును సీజ్ చేసి కేస నమోదు చేసినట్లుగా సి.ఐ.తెలిపారు.

సూర్యగ్రహణంతో యాగంటి ఆలయం మూసివేత

బనగానపల్లె,అక్టోబర్25,ప్రభాతవార్త: మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర్ల ఆలయం మంగళవారం సూర్యగ్రహణం కారణంగా మూసివేశారు. ఉదయం ప్రాతకాల పూజలు, అభిషేకాల అనంతరం ఆలయాన్ని అర్చకులు మూసివేశారు. బుధవారం తెల్లవారుజామున ఆలయ సంప్రోక్షణ నిత్య పూజల అనంతరం భక్తులకు దర్శనం అనుమతిస్తామని ఆలయ ఈవో బి. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహేష్ శర్మ, సత్యమయ్య, చిన్నా, దేవుడు, ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

హిందూ ముస్లీం బాయి బాయిగా మెలగాలి
-ఉరుసు సందర్భంగా దర్గాను సందర్శించిన భూమా

నంద్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్తః పట్టణంలో ముస్లీంలు, హిందువులు ఐక్యమత్యంతో మెలిగి పట్టణాన్ని మరింత అభివృద్ధి సాధించేందుకు కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని మాజీ ఎమ్మెల్యే, నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాంధీచౌక్‌లో వెలసిన హజరత్ సయ్యద్ గులాబ్ షా వలి దర్గాహ్ సందర్శించి ప్రతే్యక ప్రార్థనలు నిర్వహించారు. కమిటీ సభ్యుల అహ్వానం మేరకు దర్గాహ్‌ను సందర్శించి ప్రతే్యక పాతేహాలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డిని సత్కరించారు. అనంతరం బంగారు అంగళ్ళ మెయిన్ బజారు వీధిలో వున్న హాజరత్ ఖ్వాజా సయ్యద్‌షా జమాలుద్దిన్ బాద్‌షా దర్గా 748వ ఉరుసు సందర్భంగా ఫాతేహాలో పాల్గొని దువ్వా చేశారు. ఈసందర్భంగా పట్టణంలో ముస్లింలకు ప్రతే్యక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షుల మణియర్ కలీల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలి, కౌన్సిలర్ నాగార్జున టిడిపి నాయకులు మస్తాన్‌బాబా, అబ్దుల్ వారీస్, అప్జల్, ఉప్పరి సురేష్, జియా బాష, పర్వేజ్, హరి, నసీరాబేగం, షేక్ బాబా ఫకృద్దిన్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

సమాయానికి రాని 108 వాహనం వ్యక్తి మృతి

నంద్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా పరిధిలోని శిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అరోగ్య పరిస్థితి క్షిణించడంతో 108 వాహనానికి ఫోన్ చేశారు. గ్రామంలోని బంధువులు పలుమార్లు ఫోన్ చేసిన ప్పటికి స్పందన లేదు, అతని బంధువులు తీవ్ర అందోళన చెందారు ఆ సమయంలో ఎలాంటి వాహనం లేకపోవడంతో ఆ వ్యక్తి పరిస్థితి విషమించి మృతిచెందడం జరిగింది. సమయానికి 108 వాహనం వచ్చి ఉంటే అతను బ్రతికేవాడని బంధువులు అరోపిస్తున్నారు. ప్రజల ఆర్యోగం క్షిణించినప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు 108 వాహనాన్ని ఫోన్ చేస్తే వస్తుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహ న్‌రెడ్డి చెప్పిన మాటకు సిబ్బంది స్పందించకపోవడం ఓ నిం డు ప్రాణాన్ని పొగొట్టుకోవాల్సి వచ్చిందిన బంధువులు అరోపిస్తున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని
అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,అక్టోబరు 25,ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం ఆలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి పరిచయ,అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలకు పట్టభద్రుల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రతిఒక్కరు తమ మండలాల పరిధిలోని గ్రామాల్లో పట్టభద్రుల వివరాల సేకరించి వారిలో ఎంతమందికి ఓట్లు నమోదయ్యాయో..ఇంకా ఎంతమంది ఓట్లు నమోదవ్వాలి..అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు తెలియజేస్తూ ఎన్నికల్లో ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. నవంబరు 7వ తేదీ వరకు ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని మనం ఈ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని 2019అక్టోబరు నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఓట్లు,నమోదు చేసేవిధంగా మీరందరు కృషి చేయాలని గతంలో ఉన్న ఓట్లు రద్దయ్యాయని ప్రతిఒక్కరు కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడా పార్టీ గుర్తులు ఉండవని అభ్యర్థి పేరు

ఎమ్మెల్సీ అభ్యర్థిని పరిచయం చేస్తున్న గుమ్మనూరు జయరాం

దగ్గర 1వ నంబరు ప్రాధాన్యత ఓటును వేయించాలని సూచించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించి సిఎం జగనన్నకు బహుమానంగా అందిద్దామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీ ంద్రరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అడుగుజాడల్లో నడుస్తూ తన భాద్యతను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయచైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు, హాలహర్వి, దేవనకొండ,ఆస్పరి జడ్‌పిటిసిలు ఏరూరు శేఖర్,లింగప్ప,కిట్టు,దొరబాబు,కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ బుజ్జమ్మ బావ శేషప్ప,మండల కన్వినర్లు వీరేష్,షఫీవుల్లా, భీమప్పచౌదరి,ఆలూరు ఎంపిపి శ్రీరాములు,హొళగుంద ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా,హాలహర్వి ఎంపిపి నెట్టెకంటమ్మ,హొళగుంద సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బాలిక కార్మిక పాఠశాల లేకున్నా నిధుల స్వాహాపై విచారణ చేపట్టిన డిఇఓ
-ప్రభాతవార్తకు స్పందన

డిఇఓ అనురాధ

నంద్యాల విద్య, అక్టోబర్ 25, ప్రభాతవార్తః జిల్లాలో సుద్దల పేటలో బాలకార్మిక పాఠశాల లేకున్నా నిధుల స్వాహా చేశారన్న వార్త ప్రభాతవార్తలో ఆదివారం ప్రచురితమైంది. దీనిపై డిఆర్‌డిఎ పిడిలు, ఎన్‌సిఎల్‌పి అధికారులు, లెబర్ అధికారులు తర్జనభర్జనలు పడుతునానరు. అయితే నంద్యాల్లో ఆ పాఠశాల ఉందా లేదా అన్న అంశంపై జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ స్పందించి విచారణ చేపట్టారు. ఆ పాఠశాల ఎప్పుడు ప్రారంభించబడింది. ఎంతవరకు నిధులిచ్చారు. అన్‌లైన్‌లో ఉందా లేదా? మధ్యాహ్నభోజన పథకం అమలు చేశారా లేదా? ఆ పాఠశాలలో విద్యార్థులకు యుడైస్ ప్రకారం అన్‌లైన్‌లో పిల్లలు నమోదై ఉన్నారా అనే విషయాలపై నంద్యాల డిప్యూటి డిఇఓ మహమ్మద్ బేగ్‌ను నంద్యాల ఎంఇఓ బ్రహ్మంను విచారించారు. పాఠశాల 2021లో మూసివేసినట్లయితే తిరిగి ఆ పాఠశాలకు 2021 ఎప్రిల్ నుంచి 2021 అక్టోబరు దాక పిల్లలున్నారని బిల్లులను సమర్పించింది ఏవరు? నిధుల మంజూరుకు కలెక్టరు కార్యాలయానికి ఫైల్ పంపింది ఏవరు అంటూ వివరాలపై జిల్లా విద్యాశాఖాధికారి వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో విద్యాశాఖ ప్రమేయం ఎంత? లెబర్ డిపార్టుమెంట్ ఎన్‌సిఎల్‌పి డిపార్టుమెంట్, డిఆర్‌డిఎ డిపార్టుమెంట్‌లలో కలెక్టరు కార్యాలయానికి నిధుల కోసం ఏవరు బాధ్యత వహించారు. అన్న వాటిపై వివరాలను సేకరిస్తున్నారు.

ఎంఇఓ పాత్రపై విచారణ చేపట్టాలిః నంద్యాలలో బాలకార్మిక పాఠశాలలో జరిగిన అవకతవకలపై నిధుల స్వాహాపై ఎంఇఓ బ్రహ్మం పాత్రపై విచారణ చేపట్టాలని జిల్లా బిటిఎఫ్ సంఘం అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి అనురాధకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. బాలకార్మిక పాఠశాలకు సంబంధించి బోగస్ రికార్డులు నెలకొల్పడంలో సహకరించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారన్న అరోపణపై ఎంఇఓ పాత్ర ఎంతనో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వాస్తవాలపై నిజనిర్ధాన తేల్చి దుర్వినియోగం అయిన ప్రభుత్వ సొమ్ము స్వాధీనం కోసం పాత్రదారులపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉద్యమ అభ్యర్థులు పోతుల - కత్తిలను గెలిపించుకుందాం

సమావేశంలో ఒకరిని ఒకరు సంఘీభావం తెలుపుకుంటున్న దృశ్యం

నంద్యాల విద్య, అక్టోబర్ 25, ప్రభాతవార్తః ఎంతో కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉద్యమాలు ద్వారా సాధించుకున్న హక్కులను అధికార బలంలో హరించి వేస్తు గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులను మానసిక క్షోభకు గురిచేసి ఆర్థిక ప్రయోజనాలు లేక ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ఎదుర్కొవాలంటే పిడిఎఫ్ నాయకులను ఎమ్మెల్సీగా ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతో ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో వివేకానంద అడిటోరియంలో ఎమ్మెల్సీ పరిచయ కార్యక్రమ సభను ఎస్టీయు, యూటిఎఫ్, సిఐటియు, అవాజ్ కమిటీ, జెడియు, డిపైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, విద్యార్థి, యువజన మహిళా సంఘాల అధ్వర్యంలో ప్రతే్యక కార్యక్రమం జరిగింది. స్వార్థం లేకుండా ఉద్యోగాలు చేసుకుంటూ ప్రజాసేవ కోసం ఉద్యోగాన్ని వదులుకొని ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు సేవ చేయాలనే తలంపుతో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీచేస్తున్నామన్నారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోతుల నాగరాజును గెలిపించాలని తీర్మాణం చేశారు. ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు మాట్లాడుతూ అందరు ఏకమై వీరిపురిని గెలిపించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచా ్చరు. ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రతిఒక్కరిని బాగస్వామ్యం చేసి ఓటను నమోదుచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలి, యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, సుధాకర్, ఉర్దు ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శిలు కరిముల్లా, శివశంకర్, శ్రీనివాసరావు, విద్యార్థి సంఘాల నాయకులు ధనుంజయ శివకృష్ణ, అవాజ్ కమిటీ కన్వీనర్ మస్తాన్‌వలి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాణిక్యం శెట్టి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రముఖ న్యాయవాదులు శ్రీనివాసమూర్తి, శంకరయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్‌కుమార్, సద్దాం వుసేన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జీ చింతల మోహన్‌రావు, ఎస్సీ,బిసి మైనార్టీ నాయకులు శేషఫణి, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి వారు పాడిన పాటలు ఎంతగానో సభికులను అకట్టుకున్నాయి.

పేదల సొంతింటి కల నేరవేరేలా చిత్తశుద్ధితో పనిచేయండి - జిల్లా కలెక్టర్

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

నంద్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్తః జగనన్న లేఅవుట్‌లలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేసి పేదల సొంతికలను సాకారం చేసేందుకు సంబంధిత అధికారులు చిత్త శుద్ధితో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. మంగళవారం జిలా్ల అధికారులతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వర్షాలు తగ్గాయని, ఇసుక సమస్య తీరిపోయిందని ప్రతివారం ఇళ్ళ పురోగతిపై తాను సమీక్షిస్తానని వారం వారం ప్రగతి కనబడాలని జిల్లా కలెక్టరు అధికారులను అదేశించారు. ఇంకా ప్రారంభించని ఇళ్లు ఏవైనా ఉంటే యుద్ద ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. జగనన్న లేఅవుట్‌లలో మొత్తం 48,995 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు 5780 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. 9007 గృహాలు బేస్‌మెంటు స్థాయిలోను, 22,779 గృహాలు బిలో బేస్‌మెంటు స్థాయిలో, 2466 గృహాలు రూఫ్‌స్థాయిలో 3398 గృహాలు రూఫ్‌కాస్ట్ దశల్లో నిర్మాణాలున్నాయన్నారు. నిర్మాణాల ప్రగతి అంశాలను సీరియస్‌గా తీసుకొని పనులు ముమ్మరంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద మంజూరైన 12,201 గృహాలకు గాను 8404 గృహాలు రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. వీటన్నింటిని రూఫ్‌లెవల్‌కు తీసుకురావాలని అదేశించారు. విడియోకాన్ఫరెన్స్‌లో గృహానిర్మాణశాఖ పిడి శేషుబాబు, హౌసింగ్ ఇఇ మాధవరావు, మున్సిపల్ కమిషనర్లు హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఎంపిడిఓలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో మృదులాస్థి మార్పిడి
శస్త్రచికిత్స విజయవంతం

కర్నూలు కైమ్,అక్టోబరు 25,ప్రభాతవార్త : చిన్నవయసులోనే కాలికి అయిన గాయం కారణంగా తీవ్రమైన మోకాలి నొప్పితో భాదపడుతున్న ఓ యువకుడికి అత్యంత అరుదైన మృదులాస్థి మార్పిడి శస్త్రచికిత్స చేసి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఊరట కల్పించారు. కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి కిరణ్‌కుమార్ తెలిపిన మేరకు వివరాలు నగరానికి చెందిన 30ఏళ్ల యువకుడికి ఆటోలో అయిన గాయం కారణంగా తీవ్రమైన మోకాటినొప్పితో కిమ్స్ ఆసుపత్రికి వచ్చాడు. ఎం ఆర్ఐ స్కాన్ తీసి చూస్తే,మృదులాస్థి కొంత భాగం అరిగిపోయి ఆ ప్రాంతం మీద బరువు పడినప్పుడల్లా మోకాళ్ల నొప్పులు వచ్చేటివి. సాధారణంగా పెద్దవయసు వాళ్లకైతే మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేస్తారు. కానీ యువకుడు కావడంతో మోకాలిని కాపాడేందుకు ఓట్స్ అనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. మోకాలిపై బరువు పడేచోట మృదులాస్థి దెబ్బతిని ఒక గంటలాగ అయిపోయింది. కీళ్ల వద్ద మృదులాస్థి మట్టూ ఉంటుంది. కానీ కొన్ని చోట్ల మాత్రమే బరువు పడుతుంది,మిగిలిన చోట్ల పడదు. అందువల్ల బరువు పడని ప్రదేశం నుంచి మృదులాస్థిని సేకరించి దాన్ని ఇప్పుడు దెబ్బతిన్న చోట పెట్టాలని నిర్ణయించి ఇలాంటి శస్త్రచికిత్సను ఓట్స్ టెక్నాలజీతో విజయవంతం చేశారు. ముందుగా ఆర్థోస్కోపిక్ పరీక్ష ద్వార మోకాలిని పూర్తిగా పరిశీలించి తర్వాత మోకాలిపై రంధ్రం చేసి,దెబ్బతిన్న ప్రాంతంలో ఎంత మృదులాస్థి అవసరం అవుతుందో తెలు సుకుని తర్వాత మోకాలిపై బరువుపడని చోటు నుంచి ఎముకను,మృదులాస్థిని సేకరించి దాన్ని మోకాలిలో పాడైన ప్రాంతానికి చేరుస్తారు. ఇక్కడ 8మి.మీ ప్లగ్స్గ్రాఫ్ట్ తీసుకుని,అదే కాలికి అదే ఎముకలో మార్చారు. సాధారణంగా ఇలా తీసిన చోట ఆరు వారాలు విశ్రాంతి తరువాత ఆ యువకుడు చక్కగా నడుస్తూ తన పనులన్నీ తాను చేసుకుంటున్నాడని డాక్టర్ కిరణ్‌కుమార్ వివరించారు. కర్నూలులో ఈ తరహా శస్త్రచికిత్స చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

ప్రతికుటుంబానికి వందరోజులు పనికల్పిస్తాం

బండిఆత్మకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్తః ప్రజలు కూలీపని చేసుకొని జీవనం సాగించేవారికి పనిలేని సమయంలో పని కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం చట్టం దా్వరా ప్రతికుటుంబానికి 100 రోజులు పనికల్పిస్తామని మండల ప్రొగ్రాం అఫీసర్ వసుధా అన్నారు. మండలంలోననిఒఒ ఈర్నపాడు, నారాయణపురం, కడమల కాల్వ గ్రామ పంచాయితీలలో 2023-24 సంవత్సరానికి ఉపాధి పనులు గుర్తించడానికి గ్రామ సచివాలయ సిబ్బందికి క్షేత్ర సహాయకులకు వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల కోరిన పనులను గుర్తించాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ సిబ్బంది సామేల్, గోపాల్, పంచాయితీ సెక్రటరీలు అబ్దుల్ హాక్, శేషకుమారి, వేణుగోపాల్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ చంద్ర సినిమా ఫస్ట్‌ఫుల్ వాల్‌పోస్టర్ విడుదల చేసిన మంత్రి జయరాం

ఆలూరు,అక్టోబరు 25,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలానికి చెందిన వైకాపా మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ నటించిన సైకిల్ చంద్ర సినిమా ఫస్ట్‌లుక్ వాల్‌పోస్టర్‌ను మంత్రి గుమ్మనూరు జయరాం విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమా యూనిట్ బషీర్ ఆలూరి మరియు రవిప్రకాష్‌రెడ్డిల ఆద్వర్యంలో సైకిల్ చంద్ర సినిమా ఫస్ట్‌ఫుల్ వాల్‌పోస్టర్‌ను పూజలు నిర్వహించి మంత్రి జయరాం,వారి సోదరులు నారాయణస్వామి,శ్రీనివాసులు చేతుల

ఫస్ట్‌లుక్ వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న మంత్రి జయరాం

మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ మారుమూల మండలంలో ఉన్న తనను గుర్తించి ఈ చిత్రంలో ప్రధాన విలన్ పాత్రను చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే చిత్రయూనిట్ సభ్యులు రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలో ఉన్న యువత సైతం సినీపరిశ్రమలో తనవంతుగా గుర్తింపు తీసుకొచ్చేందుకు ఇలాంటి సినిమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎంపిపి హేమలత భర్త,వైకాపా యువ నాయకులు మారయ్య,సీనియర్ నాయకులు కమ్మరచేడు మల్లికార్జునరెడ్డి,ఆలూరు మండల కన్వినర్ వీరేష్,గుమ్మనూరు నారాయణ యూత్ సభ్యులు సుధాకర్ తదితరులున్నారు.

ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజానీకం అమరావతి రైతులకు అండగా ఉండండి

మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 25, ప్రభాతవార్తః రాష్ట్రంలో గడిచిన మూడున్నర సంవత్సరాలుగా వైసీపీ అరాచక పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యం ఖూని అయిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. రాష్ట్ర ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి రాజధానిగా ఉండాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి శాసన సభలో బలంగా డిమాండ్ చేసిన వ్యక్తి వారి పార్టీ నాయకులు తమ పార్టీ అధినేత అమరావతిలో ఇళ్లు కట్టుకున్నారు ఇక్కడే ఉంటారు రాజధాని అమరావతికి కట్టుబడి పనిచేస్తారని టిడిపి అధ్యక్షునికి కనీసం ఇళ్లు కూడ ఇక్కడ లేదని విమర్శలు గుప్పించారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపొంది అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి జనగ్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానులంటూ రాష్ట్రాన్ని ముక్కలు చేసేందుకు కంకణం కట్టుకున్నారని విమరి ్శంచారు. అమరావతి రైతులు హైకోర్టును అశ్రయించగా హైకోర్టు కొని ్న సూచనలు ఇచ్చి వారి పాదయాత్రకు అనుమతులివ్వడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్ర చేస్తున్న వారిపై వైసీపీ నాయకులు కార్యకర్తలు నానా ఇబ్బందులకు గురిచేస్తు వారిపై నీళ్ళ ప్యాకెట్లు, కిరోసిన్ బాటిళ్లు, రాళ్లు, కర్రలు మొదలగువాటితో విసురుతూ వారి పాదయాత్ర ప్రాంతాల్లో నల్ల బెలున్లు వదులడం వంటి నీచమైన కార్యక్రమాలకు వైసీపీ పాల్పడడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కాలరాస్తు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తారా? ఇదేనా మహిళల పట్ల మీకున్న గౌరవం, 151 మంది ఎమ్మెల్యేలు, 22 ఎంపీ సీట్లు ఇచ్చారనే గర్వంతో వీర్రవీగడం మానండి అని ఉద్భోదించారు. ఒక్క అవకాశమిచ్చి తప్పుచేసినందుకు పశ్చాతాపం పడుతున్నారని ఎన్నికల కోసం ఎదురుచుస్తున్నారన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఐదుకోట్ల ప్రజానికానికి ఒక్కటే విన్నవిస్తున్నా అమరావతి రాజధాని కోసం పోరాటం చేస్తున్న రైతులకు మహిళలకు అండగా నిలవండి, అమరావతే ఏకైక రాజధాని అని చెప్పండి

డిసెంబర్ 21 నాటికి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలి
- జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు, అక్టోబర్, 25, ప్రభాతవార్త : జిల్లాలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను డిసెంబర్ 21 నాటికి పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు హౌసింగ్ అధికారులను ఆదేశించారుమంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ మండలాల వారీగా ఇళ్ళ నిర్మాణాల పురోగతిని హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్తగా మంజూ రైన ఇళ్లకు రిజిస్ట్రేషన్, జియోటాగింగ్ వచ్చే ఈ వారంలోపు పూర్తి చేయా లని కలెక్టర్